

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి






## ఆడ శివంగిలా.. దూసుకుపోతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

### సుపరిపాలనలో ఘన స్వాగతం పలుకుతున్న పల్లె జనం ◆ తండ్రిని మించి పాలన సాగిస్తున్న నెలవల

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్** తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట నియోజికవర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, అందరికి చుపరచితిడు మాజీ పార్లమెంట్, మాజీ శాశన సభ్యులు గా ప్రజలకు సేవలందించిన నెలవల సుబ్రమణ్యాం కుమార్తె కావడం నియోజిక వర్గం ప్రజలకు కొత్తగా కనబడటం లేదు ఈ మె తండ్రిని మించి రాజకీయం చేస్తూ నిత్యం ప్రజల మధ్య లో ఉంటూ ప్రజా సమస్యలు పరిస్కారిస్తూ మీకు నేను ఉన్నాను. అంటూ ప్రజల వద్దకు పోతుంది. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా మిగతా 4లో..





## శ్రీవారి సేవలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్


వివరాలు 2లో..





# చిరునవ్వే రోగులకు సంజీవిని

- హృద్రోగుల కల్ప తరువు డాక్టర్ వనజాక్షమ్మ
- రోగులకు మనోధైర్యం చేకూర్చుతున్న వైనం
- ఆమె అంకితభావానికి పలువురు మెచ్చుకోలు
- ఆమె రోగుల పట్ల చూపుతున్న చిరునవ్వే సంజీవిని



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఆమె వైద్య వృత్తిలో డాక్టర్, పేరు మోసిన కార్డియాలజిస్ట్, అయితే ఆమె రోగుల పట్ల చూపుతున్న ప్రేమ, వాత్సల్యం హృద్రోగులు పట్ల కల్పతరువుగా మారింది. డాక్టర్ అనగానే సూటు, బూటు వేసుకొని మెడలో స్టెతస్కోప్ తగిలించుకుని చక్కర్లు కొడుతున్న డాక్టర్లను చూసి ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులు చలించిపోయేవారు. కానీ డాక్టర్ వనజాక్షమ్మ అటువంటి విధానాలకు స్వస్తి పలికారు. ఒక సాధారణ వ్యక్తిగా తన ఓపి గదిలో కూర్చుంటారు. రోగులను అక్కున చేర్చుకుని వారి సాధక బాధలను క్షుణ్ణంగా విని వారికి మనోధైర్యాన్ని కలిగించి పంపుతున్న వైనం పలువురిని ఆశ్చర్య చకితులను చేస్తోంది. ఎంతటి హృద్రో గ సమస్యలు తో బాధపడుతూ ఆమె వద్దకు వెళితే ఆమె చెప్పే మాటలు వింటుంటే గది వెలుపలకు వచ్చిన వెంటనే రోగులు సంతోషంతో గెంతు లేస్తున్నా రు. ఈమె ఎవరో కాదు మనకు తిరుపతి సమీపంలోని సిమ్స్ వైద్యశాలలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వనజాక్షమ్మ. డాక్టర్ వనజాక్షమ్మ తన ఓపి గదిలోకి వెళ్లిన వెంటనే హృద్రోగా సమస్యలతో బాధపడుతున్న రోగులు క్యూ కడతారు. రోగులు తమకున్న సమస్యలను ఆమెకు వివరిస్తారు. ఆమె నెమ్మదిగా విని చిరునవ్వుతో వారిని పలకరించి వారిలో మనోధైర్యాన్ని చేకూర్చుతారు. రోగి తన బాధలను ఎంతసేపైనా ఆమెకు వివరిస్తున్నప్పటికీ ఆమె విసుకు చెందదు. ఓపికగా విని మందుల కన్నా మనోధైర్యమే మిన్న అన్న చక్కటి మాటలను వారికి చెప్పి నిజ జీవితంలో గడపవలసిన తీరుతెన్నులను వివరిస్తూ, ధ్యానం వైపు మొగ్గు చూపాలని వివరిస్తుంది. దీంతో హృద్రోగ సమస్యలు ఉన్న రోగులు డాక్టర్ వనజాక్షమ్మ వివరించిన మాటలు విని ఇక తమకు ఏమీ కాదని ధైర్యంతో గది వెలుపలకు సంతోషంతో వెళుతుంటారు. ఇక హృ ద్రోగ సమస్యలతో గుండెపోటుకు గురైన వ్యక్తులకు చికిత్స చేయడంలో ఆమెకు ఆమె చికిత్స అనంతరం రోగికి ధైర్యం చేకూర్చి ఆ ధైర్యంతోనే రోగి త్వరగా కోలుకుని ఆమెకు చేతులెత్తి నమస్కరించే స్థితిలో ఆమె తిరస్కరించి వారిని ఆప్యాయతంగా అక్కున చేర్చుకోవడం పలువురిని ఆశ్చర్య కితులను చేస్తుంది. ఆమె రోగులు పట్ల చూపుతున్న చిరునవ్వే సమస్త రోగాలకు సంజీవినిలాగా పనిచేస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. నిత్యం రోజురోజుకీ హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇటువంటి సమయంలో డాక్టర్ వనజాక్షమ్మ సేవలు ఎంతో అవసరం. ఇటువంటి వైద్యులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పలువురు భావిస్తున్నారు.

# శ్రీవారి సేవలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో సతీసమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం మహా ద్వారం వద్దకు చేరుకున్న అబ్దుల్ నజీర్ కు టీటీడీ ఈవో శ్యామల రావు ఇస్తికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు గవర్నర్‌కు ఆలయ విశిష్టత, ప్రాముఖ్యత గురించి వివరించారు. ధ్వజస్తంభానికి నమస్కరించి ఆలయ ప్రవేశం చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు గవర్నర్ అబ్దుల్ నజీర్ ను వస్త్రంతో సత్కరించారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేయగా ఈవో శ్యామల రావు శ్రీవారి చిత్రం పటం, శ్రీవారి మహా ప్రసాదం అందించారు.

# గవర్నర్‌తో శ్రీకాళహస్తి వడకలూరు మస్తానయ్య



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్, న్యాయవాది వడకలూరు మస్తానయ్య ఆదివారం వడకలూరు మస్తానయ్య అడ్వకేట్ శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకొని విజయవాడకు తిరుగు ప్రయాణంలో తిరుపతి విమానాశ్రయంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల తీర్థ, ప్రసాదాలు అందించి శేషావస్త్రముతో సత్కరించి వీడ్కోలు పలికారు.

# పిఎం మన్ కీ బాత్ కార్యక్రమంలో మహిళల రిజర్వేషన్లపై చర్చ

**- బిజెపి నేత డాక్టర్ చంద్రప్ప**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత ప్రధాని మన్ కీ బాత్ మన్ కీ బాత్ 124 సంచికను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలను గౌరవిస్తు ప్రసంగం కొనసాగించారని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చం ద్రప్ప తెలిపారు. ఆదివారం తన స్వగృ హంలో మన్ కీ బాత్ 124 సంచికను వీక్షించారు. ప్రధానమంత్రి, ఉషా చౌద రిని, మురాద్ నగర్ జిల్లా ఘజియా బాద్‌లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తను. మీరు మహిళలకు ఇచ్చిన గౌరవం మహిళలు కోసం మీరు ప్రా రంభించిన వివిధ పథకాలు గ్రామీణ, మధ్యతరగతి మహిళలను స్వావలంబన చేస్తున్నాయి. మీరు మహిళలకు ఇచ్చిన 33 శాతం రిజర్వేషన్ ఎన్నిక లలో కూడా ఊహించనిది. మీరు దానిని సాధించారు. మహిళలను సాధికారత, స్వావలంబన పొందేలా చేసినందుకు నేడు బిజెపి పార్టీ నాయకులు, బిజెపి మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. మహిళలు గౌరవించే చోట దేవతలు కొలువంటారని ఇలాంటి సంస్కృతి ఒక బీజేపీ కొనసాగుతుందని తెలియజేశారు.

# శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు భూమి పూజ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పురపాలక సంఘం పరిధిలో బైపాస్ రోడ్డులోని, క్రిష్ణగిరి సర్కిల్ లో ఉన్న శ్మశాన వాటికను అభివృద్ధి చేయుటకు గాను పూజా కార్యక్రమ మును నిర్వహించనున్న ట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ విప్, కడ పొలిటికల్ కమిటీ చైర్మెన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, చైర్ పర్సన్ కుప్పం పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఉదయం 10.00 గంటలకు పూజ కార్యక్రమం జరుగునని తెలిపారు. కావునా మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అందరూ తప్పకుండా హాజరై సదరు జరగబోయో భూమి పూజ కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా కమిషనర్ శ్రీనివాసరావు కోరారు.

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కె.విజయా నంద్ ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, డైరీ, క్యాలెండర్‌ను ఈవో జె.శ్యామలరావు అందజేశా రు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెల్లగుండ్లపల్లిలో.. మాన్‌కీబాత్..



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండలం తెల్ల గుండ్లపల్లి గ్రామంలో వీక్షించారు. పోలింగ్ బూత్ 79 నందు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని ఆదివారంతిలకించారు. కార్యక్రమంలో క్రీడాకారులను గురించి, స్వచ్ఛభారత్ గురించి, అలహాబాద్ బ్రిడ్జిపై శుభ్రత, నాగ పంచమి, రక్షాబంధన్, శ్రీకృష్ణ జన్మాష్టమి గురించి వివరించినట్లు శేషాద్రి కుమార్ తెలిపారు. కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు సుధాకర్, నాగార్జున, మురగయ్య, ఢిల్లీ, పాల్గొన్నారు.

# యోగ ఆరోగ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక క్రమశిక్షణ దైనందిన జీవితంలో యోగ ఆరోగ్యంపై పతంజలి యోగ్ సమితి, హరిద్వార్‌లోని చీఫ్ సెంట్రల్ కోఆర్డినేటర్, ట్రైనర్ స్వామి పరమార్థ్‌దేవ్ జీ జ్ఞానోదయం చేశారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో యోగా విజ్ఞాన, సాంఖ్య యోగా విభాగాలచే "సాధన సంవాద: యోగాపై సంభాషణ" పేరుతో ప్రత్యేక ఉపన్యాసం ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయనకు ఉపకులపతి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి, అకడమిక్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా ఘన స్వాగతం పలికి స్వామీజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ అధికారి ప్రొఫెసర్ రాధా గోవింద్ త్రిపాఠి, అధ్యాపకులు డాక్టర్ కెసిఎస్ లోకేశ్వర్, డాక్టర్ టి శివ కుమార్, డాక్టర్ రాహుల్ కుమార్ శర్మ పాల్గొన్నారు.



# కుప్పం ప్రజల సంక్షేమం కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యసేవలు

**- 25 మంది ఉచిత గుండె న్యూరో శస్త్రచికిత్సలకు ఎంపిక**




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం బిఆర్ డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో బ్రెయిన్స్ హాస్పిటల్ మరియు అల్టియస్ హాస్పిటల్ బెంగళూరు వారిచే ఉచిత గుండె, న్యూరో, ఈఎన్ టీ శిబిరం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ శిభిరానికి 200 మందికి పైగా హాజరు అయ్యారు. వారిలో 25 మందికి ఉచిత గుండె న్యూరో శస్త్రచికిత్సకు సిఫార్సు చేయడం జరిగింధని తెలిపారు. అదే విదంగా ఉచితంగా ఈ సి జి 2డి ఎకో పరీక్షలు చేసి అవసరమైన వాళ్లకి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా బి.ఆర్. డి హాస్పిటల్ అధినేత డా.సురేష్ బాబు, లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ మాట్లాడుతూ కుప్పం ప్రాంత ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలానే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కుప్పం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్య కుప్పంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అలాగే బ్రెయిన్స్ హాస్పిటల్ మరియు అల్టియస్ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. హరికిరణ్, డా. నితిన్, లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, సెంథిల్ కుమార్, శివ ప్రసాద్, చరణ్, ప్రసాద్, డా. కృష్ణమూర్తి డా. వరదరాజులు, పి ఆర్రా ఓ లు రాజకుమార్, పురుషోత్తం,మణి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

## – పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు

**ఏర్పేడు మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఏర్పేడు మండలం గోవిందవరం గోవింద వరం ఎస్టి కాలనీ గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం తెలుగుదేశం నాయకులు నిర్వహించారు. గోవిందవరం గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికలకు ముందు ప్రకటించినటువంటి పథకాలన్నీ కూడా తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందుతాయని గ్రామ ప్రజలకి తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, తెలుగు యువత అధ్యక్షులు హేమాక్షి రాయల్,



రెడ్డివారి గురువారెడ్డి, పేరం ధనంజయులు నాయుడు, పున్నారావు, బాబునాయుడు, మురళిరెడ్డి, కె. మునిరత్నం, రామచంద్రయ్య, ముని క్రిష్ణయ్య, ఎం.చలపతి, కె. రాధా, కె.సీతారామయ్య, కె. చంగలరాయులు, మణి, మురళి, శివయ్య, డీలర్ జనార్దన్, కె.ప్రకాష్, కె. యుగంధర్, మునేంద్ర, హరిముని, ప్రభు, ఎం. గిరి, చంగలరాయులు, పి. చిరంజీవి, క్రిష్ణప్ప మొదలియార్, సీతాపతి ఆచారి, చిరంజీవులు నాయుడు, చంద్రారెడ్డిపూడిమురళి, క్రిష్ణవేణి, హంస మునెయ్య, దొర స్వామి, జయప్రకాష్ నారాయణ, బాలకృష్ణ, రాజగోపాల్, మునెయ్య, ఉమాశంకర్, జి. సుబ్బు యాదవ్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, వికృతమాల పంచాయతి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### ఉద్యోగుల సమస్యలపై గళమెత్తిన

# ఏపీఎన్జీజీవో సంఘం నాయకులు

**పలమనేరు మేజర్ న్యూస్** ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సాచివేత ధోరణి వీడి, చొరవగా పరిష్కార చర్యలు తీసుకోవాలని పలమనేరు ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్తూరు ఎన్జీవో హెూం నందు జిల్లా అధ్యక్షుడు రాఘవులు అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పలమనేరు ఎన్జీఓ సంఘం తరపున ఈ అంశాలు ప్రస్తావించారు. ప్రధానంగా కొత్త పీఆర్సీ కమీషన్ ఏర్పాటు,పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాల విడుదల,సరెండర్ లీవుల చెల్లింపు,బకాయిల చెల్లింపులు, మధ్యంతర భృతి ప్రకటించడం, ఇటీవల జరిగిన బదిలీల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వైద్య శాఖలో చేపట్టిన బదిలీలలో అవినీతి,అక్రమాలు, సంఘాన్ని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ఎన్జీఓ సంచారం మాస పత్రిక చందాదారుల పెంపు తదితర అంశాలపై చర్చించారు. ఈ అంశాలన్నింటినీ రాష్ట్ర పరిశీలకులు వెంకటేశ్వర్లు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెంచలరావు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని వారు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గం జిల్లా లోని అన్ని తాలూకాల నాయకులతో పాటు పలమనేరు నియోజకవర్గం తరఫున జిల్లా ఎన్జీజీఓ సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, కార్యదర్శి ఎం జయమ్మ, ఇంతియాజ్ పాల్గొన్నారు.




## పలమనేరు లయన్స్ క్లబ్ లో 70 మందికి కంటి పరీక్షలు

**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుప్పం పిఈఎస్ వైద్యశాల వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఇందులో 70 మంది కంటి రోగులు పరీక్షలు నిర్వహించుకున్నారు. వీరిలో ఎంపిక చేసిన 25 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించనునట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు కె ఆర్ జయశంకర్, సెక్రెటరీ డాక్టర్ మహమ్మద్ తెలిపారు. ఈ శిబిరానికి దాతగా లయన్స్ పత్తి శ్రీనాథ్ వ్యవహరించారు. తదుపరి కంటి చికిత్స శిబిరాన్ని ఆగస్టు 24వ తేదీ ఆదివారం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఇందులో వైద్యులు డాక్టర్ నారాయణ, ఆయుర్వేద డాక్టర్ ప్రణీత, సిబ్బంది, లయన్స్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ చంద్రయ్య శెట్టి, సీనియర్ సభ్యులు ఎం శ్రీరాములు శెట్టి చంద్రమౌళి,పుగలెంది, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సంపాదకులు డా.కె. శ్రీనివాస్‌కు కె.ఎన్. జయమ్మ స్ఫూర్తి పురస్కారం

**పలమనేరు, మేజర్‌న్యూస్** ఆంధ్రజ్యోతి దినపత్రిక పూర్వ సంపాదకులు ఉపన్యాసకులు, డాక్టర్ కె.శ్రీనివాస్‌కు కె.ఎన్. జయమ్మ స్ఫూర్తి పురస్కారాన్ని స్థానిక లయన్స్ క్లబ్ లో ఆగస్టు8వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే సాహిత్య కార్యక్రమంలో అందజేయనున్నట్లు పలమనేరు రచయిత బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టుగా నాలుగు దశాబ్దాలకు పైగా కె.శ్రీనివాస్ రాసిన కథనాలు, సంపాదకీయాలు, చేసిన ఎన్నో ఇంటర్వ్యూలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు రచయిత బాలాజీ తెలిపారు. అదేవిధంగా తన తల్లి జయమ్మ జ్ఞాపకార్థం గతంలో కథారచయిత సుంకోజి దేవేంద్రాచారికి కూడా 2023లో ఈ పురస్కారాన్ని బాలాజి అందజేశారు.



## శ్రీపరశురామేశ్వర స్వామికి విరాళాలు

**ఏర్పేడు మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీ ఆనంద వల్లి సమేత శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవస్థానానికి శ్రీ తులసి సంరక్షణ ట్రస్ట్ వారు స్వామికి వెండి పంచ, నాగ పడగి గల ఎర్రరాయి ఉన్న విభూదిపట్టి, సమర్పించారు. 6 కేజీలు,351. గ్రాములు, 30 మిల్లి గ్రాములు, స్వామివారి కైకేర్యాదం సమర్పించారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ కార్యనిర్వాహణాధికారి రామచంద్ర రెడ్డి శోకత్ ఏర్పాటు చేసి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేయించి, వారిని సత్కరించి, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదములను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు , గుడిమల్లం గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జనసేన నాయకురాలు రతి మృతదేహానికి నివాళులు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలంఅన్నూరు పంచాయతీ, కృష్ణ సముద్రం గ్రామం.జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై అక్క రతి భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన.ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## విజ్ఞాన శాస్త్రాన్ని ఆసక్తికరంగా బోధించాలి

**పలమనేరు, మేజర్ న్యూస్** విజ్ఞాన శాస్త్రాన్ని ఆసక్తికరంగా బోధించినప్పుడే పిల్లలు సులభతరంగా అర్థం చేసుకుంటారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు అన్నారు. ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో జె.టి.డి. ఆధ్వర్యంలో ముద్రించిన టీచింగ్ లైట్ ద రైట్ వేపుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుస్తక రచయిత మనీ సులభతరంగా ఎలా బోధించాలి అన్న విషయాలు పుస్తకంలో పొందుపరిచాడని అభినందించారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో మణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు వేణుగోపాల్ రెడ్డి, బాలసుందరం, ఉమామహేశ్వర్ రెడ్డి, జే టి డి ధనంజయ, వెంకట నరసయ్య,ప్రభాకర్, గౌతమి, శ్రీపురం సీతారామయ్య, విజయ్, పి. తులసినాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు .




### సిలకమహాలక్ష్మి గుడి నిర్మాణానికి

## కోలా దంపతుల విరాళం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం శ్రీ చిలక మహాలక్ష్మి గుడి నిర్మాణం కొరకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్, శ్రీ కోలా ఆనంద్ వారి శ్రీ వైశాలి , మన గుడి కొరకు 50.600 రూపాయలు గుడి కమిటీ వారికి సమర్పించడం జరిగింది, వారికి వారి కుటుంబ సభ్యులకి వారి మిత్రబృందానికి, వారు అనుచర వర్గానికి వారు పార్టీ సభ్యులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుందామని ఆనంద్ ఇంకా పెద్ద పెద్ద పదవులు వరించాలని అని తెలిపారు.

# ఏర్పేడు మండలంలో జనంలోకి జనసేన

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** మండలంలో జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా ఆదివారం గుడిమల్లం, గుడిమల్లం హరిజనవాడ, పెనుమల్లం, రావిల్లవారి కండ్రిగ గ్రామల్లో పర్యటించి ఎన్డీఏ ప్రభుత్వ పరిపాలన గురించి, ప్రజల సమస్యలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎన్డీఏ పరిపాలన సంతృప్తికరంగా ఉందని గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో సరిగ్గా చేయని, నిలిపివేసిన పనులు తిరిగి ప్రారంభం చేయాలని ప్రజలు కోరారు. మాకు ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకం ఉందని, గత ప్రభుత్వంలో నిలిచి పోయిన సమస్యలకు తదుపరి సంవత్సరాలలో పరిష్కారం చూపాలని ప్రజలు కోరారు. ఎన్డీఏ ప్రభుత్వంలోని అధికారులతో మాట్లాడి త్వరితగతిన ఈ సమస్యలకు పరిష్కారం చూపుతామని గ్రామ ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల జనసేన అద్యక్షులు కిరణ్ కుమార్ రామిశెట్టి, మండలం జనసేన నాయకులు వరద రాజులు, ఎం. భాను చంద్ర, కె. ముని కుమార్ , పి. శివ శంకర్, వి. మోహన్, యస్.లోకేష్, పి. దిలీప్ , డి. శ్రీనివాసులు ఆ గ్రామాలు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# వంకాయ సాగులో తప్పని నష్టాలు

**మూడు ఎకరాల్లో పంట సాగు..**
**నష్టాల బాటలో రైతన్న**
**కష్టానికి తగ్గ ఫలితం లభించలేదు**
**పంట సాగుకు రూ.3లక్షల ఖర్చు**
**వంగ పంటకు వింత రోగం**
**కన్నెత్తి చూడని వ్యవసాయ అధికారులు**



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రైతు పండించిన వంకాయ పంటసాగులో కూడా నష్టాలు తప్పలేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ పంటకు వింత రోగం వచ్చి వంకాయ గిట్టుబాటు ధర లేక పంటను రోడ్డు పక్కన పార వేసిన సంఘటన రొంపిచర్ల మండలం జాండ్లవారిపల్లి గ్రామపంచాయతీ గుండ్లకాడ పల్లిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. రైతు జయరాంరెడ్డి మూడు ఎకరాల్లో వంకాయ పంట సాగు చేశారు. పంట సాగు కోసం సుమారు రూ.3లక్షలు అప్పు చేసి పంట సాగు చేశారు. అయితే వంకాయ పంటకు వింత రోగం వచ్చింది. ఎలాంటి మందులు కొట్టిన లాభం లేక పోయింది. ఈ క్రమంలో వంకాయలు



పుచ్చిపోయి, పురుగులు పడ్డాయి. ఈ కాయలను చెన్నైకు పంపిన 50కిలోల బస్తా రూ.300 ధర పలుకుతుందని రైతు విలపిస్తున్నారు. కనీసం కూలీ ల ఖర్చు కూడా రావడంలేదన్నారు. కాయలు తోటలో ఉంటే పంటపూర్తిగా పోతుందని కాయలు కోసి తోటకు దూరంగా రోడ్డు పక్కన పారవేసామన్నారు. మాకు వ్యవసాయమే ఆధారమని అలాంటి వ్యవసాయం చేయడం వలన అప్పుల పాలు అవుతున్నామన్నారు. వ్యవసాయ పంటల సాగుపై అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ అధికారులు కన్నెత్తి చూడటం లేదని తెలిపారు. ఈ ఏడాది సాగుచేసిన దోస, టమోటా, మామిడి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతుల తీవ్రంగా అప్పుల్లో మునిగిపోయారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతులను కన్నెత్తి చూడడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

**రూ.3లక్షల నష్టం...** రైతు జయరాం రెడ్డి. మూడుఎకరాల్లో వంకాయ పంట సాగు చేశాను. పంటకు వింతరోగం తగిలింది. ఎలాంటి మందులు కొట్టిన లాభం లేదు. వంకాయల దిగుబడి వచ్చిన పుచ్చి పోవడంతో రూ.6 నుంచి రూ.10 పలుకుతున్నాయి. వచ్చిన డబ్బు కూలీలకు కూడా చాలడం లేదు. ఇంకా చేతి గుండానే కూలీలకు ఇస్తూనే, పుచ్చిన వంకాయలు తోటలో ఉంటే వైరస్ వలన పంట పూర్తిగా దెబ్బతింటుందని కోసి రోడ్డు పక్కన పారవేశాను. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం ఆదుకొని గిట్టుబాటు ధర కల్పించాలి.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి ఘనస్వాగతం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి వారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కి తిరుపతి జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా బిజెపి కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి మాజీ ఉపరాష్ట్రపతిని కలిసి స్వాగతం పలికారు. సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేరుపేరునా నాయకులను కార్యకర్తలను పలకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, నాయకులు కోలా ఆనంద్ పాల్గొన్నారు.



## ఆడ శివంగిలా ... దూసుకుపోతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఏ గ్రామంలో నిర్వహించిన పార్టీ నాయకులు సహకారంతో పల్లె ప్రజలు ఎమ్మెల్యే విజయశ్రీకి పూల బాటల మీద నడిపిస్తూ, మహిళలు హారతులు, నాయకుల సన్మానాలతో ఘన స్వాగతం పలుకుతున్నారు. దీంతో ఎమ్మెల్యేపై ఎక్కడ చుద్దామన్న వ్యతిరేకత కనిపించడం లేదు. ఈ మాటలు కూడఎక్కడ కూడ జంకు లేకుండా సీనియర్ నాయకురాల్లా మాట్లాడటం చూసి తెలుగుదేశం



పార్టీ నాయకులు ఆచర్య పోతున్నారు. అంతే కాకుండ అసెంబ్లీ సమావేశాల్లో నియోజిక వర్గం సమస్యలపై మంత్రుల దృష్టికి తీసుకు పోవడం, అంతే కాకుండ ఇటీవల సూళ్లూరుపేట పట్టణ ప్రాంతం లో ఉన్న కాళంగి బిడ్జి నిర్మాణానికి కావలసిన నిధులను గూర్చి రేణిగుంట ఎయిర్ పోర్టు లో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి నివేదికలను ఇవ్వడం చూస్తే ఆమె తండ్రి గతం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ని నియో జిక వర్గానికి కావలసిన నిధులను గూర్చి అడిగినట్లు ప్రస్తుతం ఆయన కుమార్తె విజయశ్రీ పరిపాలన కూడా సేమ్ టు సేమ్ లా ఉంది. తండ్రి ధైర్యంతో ముందుకు పోతున్న ఆమెకు ప్రజల ఆధరణ మాత్రం ఎక్కడ తగ్గటం లేదు. అన్న మాటలు మెండుగా వినిపిస్తున్నాయి.

## టీటీడీ చైర్మన్‌ను కలిసిన పండితులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** అస్సాం రాష్ట్రం గౌహతిలోని ప్రసిద్ధ కామాఖ్య ఆలయ పండితులు దీక్షిత్ ప్రసాద్‌శర్మ, రోహిత్ భాయ్ రబాడియా టీటీడీచైర్మన్ బీఆర్.నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కామాఖ్య అమ్మవారి ఆలయ విశేషాలు చైర్మన్‌కి వివరించిన పండితులు, గౌహతిలోని ఆలయాన్ని సందర్శించేందుకు విచ్చేయాలని చైర్మన్‌ను ఆహ్వానించారు.



# నేడు కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని



తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితిదానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసు కోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పలువురు ప్రముఖులు పిలుపు నిచ్చారు. తిరపతి పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ అధ్యక్షులు కంచి రఘురాం ఆధ్వర్యంలో బ్రహ్మర్షి పత్రీజీ మెరిట్ స్కాలర్షిప్ 2025 ఆదివారం అరబిందో సొసైటీ ఆవరణలో ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి డివిజన్ డిప్యూటీ విద్యాధికారి కే.బాలాజీ, తిరుపతి టాస్క్ ఫోర్స్ డీఎస్పి బాలిరెడ్డి,అరబిందో సొసైటీ కార్యదర్శి సూర్య నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మున్సిపల్, జిల్లా పరిషత్ హైస్కూల్‌లలో పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు మొదటి ప్రైజ్ గా రూ 3116, ద్వితీయ బహుమతిగా 2116, తృతీయ బహుమతిగా 1116 అందజేశారు. ఈ సందర్భంగా కంచి రఘురాం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ధ్యానం అలవాటు చేసుకోవడం వల్ల చదువులో బాగా రాణించ వచ్చన్నారు. జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ప్రశాంతంగా ఆలోచించి వాటిని ఎదుర్కొనే ధైర్యం కలుగుతుందన్నారు. బాలాజీ విద్యార్థులకు నగదు బహుమతి అందజేసి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని కొనసాగించాలన్నారు. టాస్క్ ఫోర్స్ డీఎస్పి బాలిరెడ్డి మాట్లాడుతూ మానసిక చైతన్యానికి ఏకాగ్రతకు ధ్యానం దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కే ప్రసాద్ రాజు, మల్లీశ్వరి, పీ లీల, ఎం.సుబ్రహ్మణ్యం, డి.ప్రవీణ్ కుమార్, కే.శాంతి, వనజ, ఏ.జయ రామిరెడ్డి, పి.భాస్కర్ రెడ్డి, పి.జయ చంద్రారెడ్డి, జయచంద్ర ఆచారి, అరబిందో సొసైటీ రామచంద్ర, రవి, యశోద పాల్గొన్నారు.



## ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో శస్త్రచికిత్స రోగులకు ప్రత్యేక క్రీడా కార్యక్రమం



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి లోని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ తరపున, గత ఏడాది మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స చేసుకున్న రోగుల కోసం ప్రత్యేకంగా స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మోకాళ్ల ఆరోగ్యం, శస్త్రచికిత్స తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం, అలాగే రోగులు తిరిగి సాధారణ జీవితానికి ఎలా వస్తారో చూపించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. తాజా వివరాల ప్రకారం, ఆర్థోపెడిక్ డాక్టర్లకు వచ్చే రోగుల్లో సుమారు 30 శాతం మంది మోకాళ్ల నొప్పి గురించి ఫిర్యాదు చేస్తున్నారు. వీరిలో చాలామంది వృద్ధులు ఉన్నప్పటికీ, ఇప్పుడు యువతలో కూడా మోకాళ్ల సమస్యలు పెరుగుతున్నాయి. డా. వి. సునంద కుమార్ రెడ్డి సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ మాట్లాడుతూ ప్రతి మోకాళ్ల నొప్పికి శస్త్రచికిత్స అవసరం లేదు. రాత్రిళ్ళు నిద్ర రాకపోవడం, నిత్యం నొప్పి మందులు వాడాల్సిన స్థాయికి చేరినప్పుడు మాత్రమే శస్త్రచికిత్స అవసరం అవుతుంది. మిగిలిన వారు వ్యాయామం వైద్యుల సూచనలతో సమస్యను తగ్గించుకోవచ్చు అని చెప్పారు.అలాగే, ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా మోకాళ్ళ శస్త్రచికిత్సపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగుతాయి. శస్త్రచికిత్స తరువాత రోజూ చిన్నచిన్న వ్యాయామాలు చేస్తే, మోకాళ్ళ మార్పిడి ఎక్కువ కాలం బాగానే పనిచేస్తుంది,అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోగులు, శస్త్ర చికిత్సకు ముందు వాళ్లు ఎలా బాధపడ్డారో, తరువాత జీవితం ఎలా మెరుగుపడిందో తమ అనుభవాలను పంచుకున్నారు. వారి అనుభవాలు విన్నవారికి నమ్మకాన్ని, ధైర్యాన్ని కలిగించాయి. ఈ సంవత్సరం ముఖ్య అతిథిగా డా. రామ్ నారాయణ రెడ్డి, తిరుపతి అధ్యక్షుడు హాజరై మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు రోగులకు ధైర్యం ఇస్తాయి. శస్త్రచికిత్స తరవాత కూడా చురుకైన జీవితం జీవించవచ్చని ఈ కార్యక్రమం ద్వారా నిరూపితమవుతోంది. ప్రజల్లో మోకాళ్ల ఆరోగ్యం గురించి సరైన అవగాహన రావాలంటే ఇలాంటి ఈవెంట్లు తప్పనిసరిఅన్నారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ సి.ఓ.ఓ డా. శ్రీధర్ ముని మాట్లాడుతూ మేము ప్రతి ఒక్క రోగికి అవసరమైన వైద్య సేవలు అందించడంలో కట్టుబడి ఉన్నాం. మంచి చికిత్సతో పాటు శస్త్రచికిత్స తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాయామాల గురించి కూడా రోగులకు వివరించడం మాకు ముఖ్యమైందిగా భావిస్తున్నాం అని తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ తమ ఆర్థోపెడిక్ విభాగంలో రోగులకు పూర్తి సహకారం మార్గనిర్దేశనం అందిస్తున్నదని మళ్లీ నిరూపించింది.



## కోస్టల్ సెక్యూరిటీ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఐజీ

**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం దుగరాజపట్నం లోని కోస్టల్ సెక్యూరిటీ పోలీస్‌స్టేషన్ను ఆదివారం ఆ శాఖ డిఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీ చేశారు. జనరల్ తనిఖీలో భాగంగా ఆయన స్టేషన్ లోని పలు రికార్డులు పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నిఘా సేవలు ఏ విధంగా నిర్వహిస్తున్నారో ఆయన ఆరా తీశారు. డిఐజీ మాట్లాడుతూ దేశ భద్రతలో భాగంగా కోస్టల్ సెక్యూరిటీ సేవలు మరింత విస్తృత పరుస్తూ తీరం వెంబడి నిఘా ఉంచాలన్నారు. స్టేషన్ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఆయన స్టేషన్ అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు అంజిరెడ్డి, సౌమ్య, ఎఎస్సై నాగయ్య, సిబ్బంది ఉన్నారు.

## పోలీస్ గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలి

**ప్రజలకు న్యాయం చేసినప్పుడే గుర్తింపు లభిస్తుంది...**
**జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు**
**జిల్లాకు వచ్చిన 36 మంది ప్రొబెషనరీ ఎస్సైలు..**



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టబోయే ఎస్సైలు పోలీస్ గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు తెలిపారు. జిల్లాకు నూతనంగా విచ్చేసిన 36 మంది ప్రొఫెషనరీ ఎస్ఐలతో ఆదివారం ఆయన పోలీస్ అతిథి గృహం కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమయ్యారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం విలువలతో కూడిన క్రమశిక్షణ ముఖ్యమని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉన్నప్పుడే రాణించగలమని పేర్కొన్నారు. శిక్షణలో పొందిన విధి నిర్వహణలో వచ్చే సవాళ్లు వేరుగా ఉంటాయని ఆ సవాలను అధిగమించి ముందుకు వెళ్లి ప్రజలకు సరైన న్యాయం చేసినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. మనకు తెలిసినవన్నీ నిజాలు కాదని మనకు తెలియని వన్నీ అబద్దాలు కాదన్న విషయం మొదట గ్రహించి నిజానిజాలు వెలుగులోకి తీసే విధంగా విచారణ చేసి పూర్తి న్యాయం చేసే విధంగా దృష్టి పెట్టాలన్నారు. మీ నడివడికను బట్టి మీకు ప్రజల్లో, పోలీస్ సిబ్బంది లో గౌరవం మర్యాదలు పెరుగుతాయన్నారు. పోలీస్ శాఖలో హెూంగార్డు నుండి ఉన్నత స్థాయి వరకు అందరూ ఒకటేనని ప్రతి ఒక్కరిని గౌరవించాలన్నారు. క్రమశిక్షణ తప్పితే మీ క్రింది స్థాయి సిబ్బంది కూడా క్రమశిక్షణ తప్పుతారని చెప్పారు. పోలీస్ స్టేషన్లోని రికార్డులన్నిటిని పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉంటే ఎంత టి కేసులైన చేదించవచ్చునని పేర్కొన్నా రు. తిరుపతికి తిరుమల కు దేశంలో ఒక ప్రత్యేకత ఉందని అలాంటి తిరు మల తిరుపతికి మీరు వచ్చి విధులు నిర్వహించడం ఎంతో సంతోషించ తగ్గ విషయం అన్నారు. తాను ఎస్పీగా బాధ్య తలు చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలను ఎస్ఐలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పాటు డ్రోన్ కెమెరాల నిర్వహణపై వివరించారు. విధి నిర్వహణలో అలస్యం వహించిన పొరపాట్లు చేసిన సహించే ప్రసక్తి లేదని ఎస్పీ నూతన ప్రొఫెషనరీ ఎస్ఐలకు సూచించారు. జిల్లాకు కేటాయించిన 36 మంది ప్రొఫెషనరీ ఎస్ఐలలో 15 మంది మహిళా ఎస్సైలు కూడా ఉన్నారు. వీరందరికి ఒకటి రెండు రోజులలో స్టేషన్లను కేటాయించనున్నారు.

## ఎస్వీయూ అభివృద్ధికి సహకరిస్తాం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ అభివృద్ధికి ప్రభుత్వం, గవర్నర్ కార్యాలయం నుంచి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తా మని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం గవర్నర్ అబ్దుల్ నజీర్ శ్రీవారిని దర్శించుకుని తిరుగు పయనమయ్యారు. రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న గవర్నర్‌ను ఎస్వీయు ఇంచార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. వర్సిటీలో బోధన, పరిశోధన రంగాలకు సంబంధించిన ప్రగతిని గవర్నర్ కు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటుగా వారికి ఉపాధి అవకాశాలు కల్పన కోసం పూర్తిస్థాయిలో కృషి చేయాలని వీసీ, రిజిస్ట్రార్ లకు గవర్నర్ సూచించారు. అనంతరం గవర్నర్ స్పందిస్తూ ఎస్వీయూ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి గవర్నర్ కార్యాలయం నుంచి ఎల్లవేళలా పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు.



## చిత్తూరులో స్లో మోటార్ సైకిల్ రేస్..

### జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు..



**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** చిత్తూరు పట్టణ ప్రజలకు మరియు పోలీసులకు స్లో మోటార్ సైకిల్ రేస్ నిర్వహించి విజేతలకు బహుమతులను చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అందజేశారు.మోటార్ సైకిల్ నడుపు వారిలో సహనాన్ని మరియు మోటార్ సైకిల్ ను బ్యాలెన్స్ చేయు సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం అనే ఉద్దేశ్యంతో జిల్లా ప్రజలకు ఈ పోటీని నిర్వహించడం జరిగింది.ఆదివారం జరిగిన పోటీలలో ప్రజలతో పాటుగా పోలీసు సిబ్బంది మొత్తం 100 మంది ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనగా ముగ్గురు విజేతలుగా నిలిచి క్యాష్ ప్రైజ్ మరియు ట్రోఫీ ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా స్లో మోటార్ సైకిల్ రైడింగ్" కు ముఖ్యఅతిథులుగా చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, మరియు విజయం విద్యాసంస్థల చైర్మన్ తేజోమూర్తి విచ్చేసారు. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ మన దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 1.60 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు, అలాగే 4 లక్షల మందికి పైగా గాయాలపాలవుతున్నారు. ఈ దురదృష్టకర పరిస్థితులకు ప్రధాన కారణం అతివేగంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం, జాగ్రత్తలేని డ్రైవింగ్, రక్షణ సాధనాలు (హెల్మెట్, సీటుబెల్ట్) వాడకపోవడం. ప్రతి ఒక్కరు సమయాను సారంగా ప్రణాళికాబద్ధంగా ప్రయాణం చేస్తే, గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చు. కానీ, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, తాము ట్రాఫిక్ నియమాలకు లోబడి ఉండరన్న భావనతో నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారు. మన జిల్లాలో ప్రతి సంవత్సరం 360 మందికి పైగా మరణి స్తున్నారు. 1100 మందికి పైగా తీవ్ర గాయాలబారిన పడుతున్నారు. వీరిలో సుమారు 30 శాతం మంది తర్వాత మానసికంగా లేదా ఇతర ఆరోగ్య కార ణాల వలన మరణిస్తున్నా రు. ఇటీవల చిత్తూరు పట్టణంలో జరిగిన 10 రోడ్డు ప్రమాదాలపై పరిశీలించగా, మరణించిన వారు అందరూ హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని గుర్తించాం. తల మన శరీరంలోని అత్యంత సున్నితమైన భాగం కనుక హెల్మెట్ ధరించడం తప్పనిసరి. కాబట్టి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారు డ్రైవర్లు, ప్రయాణికులు సీటుబెల్ట్ పెట్టుకోవాలి. ట్రాఫిక్ నియమాలను గౌరవించాలి. పోలీస్ శాఖ నిర్వహించే అవగాహన కార్యక్రమాలలో పాల్గొని, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలి. చిత్తూరు పోలీసులు ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారు. మీరు కూడా చొరవ చూపించి, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎస్పీ హితవు పలికారు. అనంతరం జిల్లా ఎస్పీ మరియు విజయం విద్యాసంస్థల చైర్మన్ కలిసి జెండా ఊపి స్లో మోటార్ సైకిల్ రేస్ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో మొత్తం 100 మంది పాల్గొన్నారు. అందులో 10 మంది మహిళలు, 90 మంది పురుషులు ఉన్నారు. ప్రతి రౌండ్‌లో 10 మంది పాల్గొనగా, అందులో ముగ్గురు (3) విజేతలు మాత్రమే తదుపరి రౌండ్‌కు అర్హత పొందే విధంగా పోటీ నిర్వహించబడింది. చివరికి ఫైనల్ రౌండ్ ద్వారా ముగ్గురు విజేతలు ఎంపికయ్యారు. గెలుపొందిన ముగ్గురు విజేతలకు ఎస్పీ మరియు విజయం విద్యా సంస్థల చైర్మన్ చేతుల మీదుగా "విజయం విద్యాసంస్థల" వారి సౌజన్యంతో అందిస్తున్న మొదటి విజేతకు 20,000 రూపాయలు, రెండవ విజేతకు 15,000 రూపాయలు, మూడవ విజేతకు 10,000 రూపాయలు మరియు ట్రోఫీలను బహుమతిగా ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్, ఏ.ఆర్. డి.ఎస్పీలు చిన్ని కృష్ణ, మహబూబ్ బాషా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు, ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ మహేశ్వర్, రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య, ఆర్.ఐ.లు సుధాకర్, చంద్రశేఖర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# గుక్కెడు తాగునీరిచ్చి ప్రాణాలు కాపాడండి మహాప్రభో

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** తాగడానికి గుక్కెడు తాగునీరు ఇచ్చి తమ ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మోటుమల్లెల గ్రామపంచాయతీ, గంగిరెడ్డిగారి పల్లెలో తాగునీరు బోరు విద్యుత్ మోటారు 15 రోజుల క్రితం కాలిపోయింది. దీంతో గ్రామస్తులు అప్పటి నుంచి తాగునీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. గంగిరెడ్డిగారి పల్లి గ్రామంలో 23 ఇళ్ళు ఉన్నాయి. బోరెడ్డిగారిపల్లిలో 9 ఇళ్లు, కొత్తపల్లిలో 15 ఇళ్ళు ఉన్నాయని అన్నారు. ఈ మోటారు చెడిపోవడంతో అన్ని ఇళ్లకు త్రాగునీరు సమస్య ఏర్పడింది. గ్రామంలో తాగునీటి బోరు మరమ్మతులు చేయాలని అధికారులను వేడుకున్న పట్టించుకోవడంలేదని వాపోయారు. దీని వలన తాగునీటి కోసం మనుషులతో పాటు పశువులు కూడా ఇబ్బంది పడుతున్నాయని తెలిపారు. కిలోమీటర్ల మేర వెళ్లి వ్యవసాయ పొలాల వద్ద తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే తగు చర్యలు తీసుకుని తాగునీటి మోటరును మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



## ముక్కంటి సేవలో మద్రాస్ హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని ఆదివారం మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి మణింద్ర మోహన్ శ్రీవాస్తవ సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేసిన ఆయనకు ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో వేద పండితులు స్వామివారి చిత్రపటం, శేష వస్త్రాలు, ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర సీఎస్



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దర్శనానంతరం టీటీడీ చైర్మన్ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి చైర్మన్ బీ.ఆర్.నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల టీటీడీలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చైర్మన్ బీ.ఆర్ నాయుడు సీఎస్‌కు వివరించారు. అందరి సమన్వయంతో భక్తులకు టీటీడీ మరింత మెరుగైన సేవలు అందిస్తోందని సీఎస్‌కు వివరించారు.

## కార్వేటి నగరంలో సుపరిపాలన తొలి అడుగు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు నియోజక వర్గం శాసన సభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ ఆదేశాల మేరకు,మండలం డేటా అనలిస్ట్ కిషోర్ కుమార్ సహకారంతో కార్వేటినగరం పట్టణంలో 86వ బూత్ నందు ఈరోజు సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించి డోర్ టు డోర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టి వారి సమస్యలను మై టిడిపియాప్ నందు నమోదు చేయడం జరిగింది, కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ షేక్ సందాని, 86వ బూత్ కన్వీనర్ ఖలందర్ పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న కింగ్‌డమ్ మూవీ టీమ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని ఆదివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో (కింగ్‌డమ్ మూవీ టీమ్)తెలుగు సినీ ప్రముఖ నటుడు విజయ్ దేవరకొండ, సినీ నటి భాగ్యశ్రీ బోర్సే,నిర్మాత నాగ వంశీలు స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రాలుతో సత్కరించారు.



## సచివాలయ ఉద్యోగిపై కలెక్టర్‌కు తప్పుడు ఫిర్యాదు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం సిడి కండ్రిగ సచివాలయ ఉద్యోగి పొన్నగల్లు గ్రామంలో సర్వేనెంబర్ 163 ఆక్రమణ గురి అయిందని పొన్నగల్లు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ తప్పుడు ఫిర్యాదు చేశారని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్వేటినగరం మండలం పొన్నగల్లు గ్రామంలో తాసిల్దార్, వీఆర్ఓ సర్వే క్షేత్రస్థాయిలో విచారణ చేయగా ఆక్రమణకు గురి కావడం లేదని తెలిపారు.

## ఉపాధ్యాయుడు ఎస్‌కే.మాబాష సస్పెండ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట బాలికల ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎస్కే మాబాషను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ తెలిపారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న సమారు 70మంది విద్యార్థినులను యూనిఫామ్‌తో రాలేదని పీడీగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఒక్కొక్కరి వద్ద 150 గుంజీలు తీయించిడంతో విద్యార్థినులు ఆసుపత్రి పాలయ్యారు. దీంతో ఆగ్రహించిన డీఈఓ జరిగిన ఘటనపై ప్రధానోపాధ్యాయురాలు సమాచారం అందించడంలో విఫలమైందని ఆమెకు సైతం షోకాజు నోటీలు జారీచేశారు.

## భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పరమాల చుట్టుగుంట రామాపురం గ్రామాల్లో జరుగుతున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా కోరా హరి ప్రసాద్ దంపతులు వ్యవహరించారు. భక్తులు ఏడు బావులలో స్నానమాచరించి వేపాకు చేత పట్టుకుని కంకణదారులు అగ్నిగుండం వద్దకు చేరుకున్నారు గోవిందనామస్మరణ మధ్య ద్రౌపది అమ్మ వారిని అగ్నిగుండం వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేసి అగ్ని నిప్పులతో అమ్మవారికి వడిమాల కట్టారు. అనంతరం అమ్మవారి నామస్మరణతో అగ్నిగుండం ప్రవేశం చేశారు.



## పంచాయతీ కార్యదర్శి మృతి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని బంగారమ్మపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎం.డి.యాస్మిన్ ఆది వారం మృతి చెందినట్లు ఎంపిడిఓ ప్రమీల రాణి తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పంచాయతీ కార్యదర్శి ఎం.డి యాస్మిన్ ఆదివారం తుదిశ్వాస విడిచారు. సమాచారం అందుకున్న తోటి పంచాయతీ కార్యదర్శులు నాయుడుపేట పట్టణంలోని వారి నివాసానికి చేరుకొని మృత దేహానికి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గుణపాడులో రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుణపాడులో ఉపాధ్యాయులు, స్థానిక యువత ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. గత 12 సంవత్సరాలుగా పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక యువత ఆధ్వర్యంలో సంవత్సరానికి రెండుసార్లు నిర్వహిస్తున్న ప్రతిసారీ రక్తదాన శిబిరానికి స్థానికులు నుండి విశేష మద్దతు లభిస్తుండడం అభినందనీయమని కందాటి రామిశెట్టి,నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇప్పటి వరకు 30 వరకు రక్తదాన శిబిరాలలో పాల్గొని అందరి సహకారంతో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్న రామిశెట్టి ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 31 శాంపిల్స్ సేకరించి నెల్లూరు రెడ్‌క్రాస్ వారికి అందజేశామన్నారు. మొత్తం 35 మందికి పైగా రక్తదాన శిబిరంలో పాల్గొనగా ఐదుమంది మహిళలు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్‌కె నసీంఅలీ, రెడ్‌క్రాస్ పిఆర్ఓ మధుసూదన్‌రావు, హరికృష్ణ దంపతులు, అన్వర్, వినీల్, రమేష్, నాగురయ్య, మల్లికార్జున్ సురేంద్ర, నారాయణ రావు, చిరంజీవి పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి మాన్‌కిబాత్‌లో బీజేపీ నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోది మనసులో మాట మంకీబాత్ కార్యక్రమం 124వ సంచికను నేడు వినూత్న ఆలోచనలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి బీజేపీ కార్యాలయంలో బీజేపీ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి గోపాల్ బిజెపి నాయకులతో కలిసి వీక్షించారు. కొండేటి గోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కొన్ని అంశాలను ప్రధానమంత్రి, నేడు భారతదేశంలో యువత మద్యానికి బానిసలవుతున్నారు. మద్యం మత్తులో చిక్కుకున్నంతగా ప్రజారోగ్యానికి ప్రమాదకరం కాదు. మా ఆసుపత్రులు వ్యసనానికి సంబంధించిన కేసులతో నిండిపోయాయి. ఇంట్లో మద్యం అందుబాటులో ఉండటం వల్ల ప్రతిరోజూ వేలాది మంది మహిళలుగృహహింసను ఎదుర్కొంటున్నారు. మద్యం ఉత్పత్తిని నిషేధించడం ద్వారా మన దేశాన్ని మాదకద్రవ్య రహిత భవిష్యత్తు వైపు నడిపించడం ద్వారా దయచేసి చారిత్రాత్మక అడుగు వేయండి. మీ చర్య మన రాబోయే తరాలను కాపాడుతుంది. లక్షలాది కుటుం బాలను కాపాడుతుందన్నారు. ఈ నిర్ణయం దేశాన్ని మంచి దిశలో నడిపిస్తుంది. యువత దేశాన్ని రక్షించే విధంగా ముందుకు పోవాలని ఆయన కోరారని ఆయన అడుగుజాడల్లో బిజెపి నాయకులు పయనిస్తూ యువతని దేశ రక్షణకై పాటుపడే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.



## హాస్టల్ విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కోట, మేజర్‌న్యూస్:** కోటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో టీచర్ సుభాన్ వికృత చేష్టల కారణంగా అస్వస్థకు గురైన ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థులను ఆదివారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పరామర్శించారు. అంతకు ముందే హాస్టల్ వద్దకు చేరుకున్న దళిత నాయకులు, బిజెపి నాయకులు ఎస్సీ విద్యార్థులకు జరిగిన అన్యాయంపై నిరసన వ్యక్తం చేశారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించి తల్లిదండ్రులను ఓదార్చారు. అలాగే నిరసన వ్యక్తం చేస్తున్న దళిత బిజెపి నాయకులను కూడా శాంతింప చేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ కోటలో నిన్న జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయులు ఉంటే తనకెంతో గౌరవం అన్నారు. కానీ నిన్న జరిగిన సంఘటనకు ఉపాధ్యాయులు బాధ్యులు కావడం చాలా విచారకరమన్నారు. బిజెపి నాయకులు పసబాక కోటేశ్వరరావు, దళిత సంఘాల నాయకులు డాక్టర్ రామకృష్ణారావు, రంగనాథ్, అలాగే ఎమ్మెల్యే వెంట వచ్చిన టిడిపి నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,జలీల్ అహ్మద్, పలగాటి భాస్కర్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి తదితరులున్నారు.



# కోట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అమానుష ఘటన

**యూనిఫామ్ వేసుకోలేదని 60 మంది విద్యార్థినులను 100కు పైగా గుంజీలు తీయించిన పిఈటీ సుభాన్**

**తీవ్ర అస్వస్థకు గురైన విద్యార్థినులు**

**సమాచారం తెలుసుకున్న గూడూరు డిఎస్పి గీతా మాధురి ఘటన స్థలానికి చేరుకొని ఘటనపై దర్యాప్తు**

**కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలికల వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థినులు పాఠశాలకు యూనిఫామ్ వేసుకోలేదని పి ఈటి ఉపాధ్యాయుడు సుభాన్ విద్యార్థినులను కళ్ళతో శతకబాది బూతులు తిడుతూ 100కు పైగా గుంజీలు తీయించడంతో విలవిలలాడిన విద్యార్థినులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వీరిలో కొందరు కళ్ళు తిరిగి స్పృహ తప్పి పడిపోగా, మరికొందరు కాళ్లు నొప్పులతో విలవిలలాడారు. అనంతరం విద్యార్థినులను కోటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న గూడూరు డిఎస్పి గీతాకుమారి వాకాడు సీఐ హుస్సేన్, కోట ఎస్సై పవన్ ఆసుపత్రిలోని విద్యార్థులను పరామర్శించారు. ఘటనపై డీఎస్పీ దర్యాప్తు చేపట్టారు.



## భాస్కర్ నాయుడుకు సిఆర్ రాజన్ నివాళి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని గొడుగు చింత మాజీ సర్పంచ్, టిడిపి మండల మాజీ ఉపాధ్యక్షులు పైడి భాస్కర్ నాయుడు కర్మ క్రియల్లో జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ పాల్గొని నివాళులర్పించారు. భాస్కర్‌నాయుడు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భాస్కర్ నాయుడు కుమారుడు కిరణ్‌తో మాట్లాడి మనోధైర్యాన్ని నింపారు. వెదురుకుప్పం టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధానకార్యదర్శి ముని చంద్రారెడ్డి, టిఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు గాలి బాబు నాయుడు, బొమ్మేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటాద్రి నాయుడు, టిడిపి నాయకులు వెంకటాద్రి నాయుడు, మహేష్, వర్మ, మనోహర్‌నాయుడు పాల్గొన్నారు.



## జ్ఞాన ప్రసూనాంబికకు కంఠాభరణం వితరణ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబిక అమ్మవారికి భక్తులు ఆదివారం డైమండ్ నెక్లెస్‌ను వితరణగా అందించారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన శ్రీహరి శంకర్ అవధాని, పద్మావతిలు అమ్మవారికి 90.68 గ్రాముల బరువు, వజ్రములు పొదిగిన రూ.12లక్షల విలువ కలిగిన బంగారు కంఠాభరణాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి బాపిరెడ్డికి అందజేశారు. ఆలయ అధికారులు వారికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం మృత్యుంజయ మండపంలో వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు.

## ఉత్సాహంగా సుపరిపాలన-తొలి అడుగు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలో ఇంటి ఇంటికి-తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ 163 బూత్‌లో నాయకులు ఉత్సాహంగా పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించామని చెప్పారు. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరాస్తూ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కౌన్సిలర్ సోమశేఖర్, కడ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ మెంబర్, బూత్ ఇన్చార్జిలు సతీష్ కుమార్, యూనిట్ ఇన్చార్జి నాగార్జున, కె.ఎస్.ఎస్ జ్యోతినాథ్, శ్రావణ్, జబీకుల్లా, గుణశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి పట్టణం ది స్కూల్‌లో పింక్ కలర్ డే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ది స్కూల్‌లో శనివారం కిండర్ గార్డెన్ విద్యార్థులచే పింక్ కలర్ డే నిర్వహించారు. కరెస్పాండెంట్ జనార్ధన్ రావు జె.పవార్ మాట్లాడుతూ పిల్లలు ఈ దశలోనే రంగులను భాగా గుర్తిస్తారన్నారు. పింక్ రంగులో వుండే పండ్లు, ఆహారం వాటి వల్ల ఎటువంటి ఉపయోగం ఉంటుందో పిల్లలకి తెలియజేయవలసిన అవసరముందన్నారు. విద్యార్థులు పింక్ రంగుదుస్తుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెసెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## పాపారెడ్డి పురుషోత్తం రెడ్డికి అదనపు బాధ్యతలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డికి తిరుపతిజిల్లా అదనపు బాధ్యతలను బిజెపి అధిష్టానం అప్పగించిందని పురుషోత్తం రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి జిల్లా బిజెపి కార్యవర్గ మొదటి సమావేశం శనివారం జరిగినదని ఈ సమావేశంలో బిజెపి అధిష్ఠానం అదనపు బాధ్యతలు అప్పగించిందన్నారు. తాను ఆర్ఎస్ఎస్‌లో పని చేశానన్నారు. ఆ క్రమశిక్షణతోనే తనకు బిజెపి వాకాడు మండలం అధ్యక్షుడిగా కొనసాగానన్నారు. రాజకీయపరంగా సర్పంచిగా, ఆ తరువాత ఎంపీటీసీ పదవికి ఎన్నికై, ఐదు ఏళ్ళు వైస్ ఎంపీపీగా కొనసాగి, మండల అభివృద్ధిలో క్రియాశీలకంగా వ్యవహరించారు. గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్‌గా కొనసాగుతూ, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విజయంలో ప్రత్యేక పాత్ర పోషించానన్నారు. బిజెపి అధిష్టానం నన్ను గుర్తించి జిల్లా అదనపు బాధ్యతలు అప్పగించారన్నారు. పాపా రెడ్డికి శ్రేయోభిలాషులు, అభిమానులు, కూటమి నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## బోయకొండ గంగమ్మకు రూ.30వేలు విరాళం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తిస్వరూపిణి బోయకొండ గంగమ్మకు దాతలు రూ.30వేలు విరాళాన్ని అందించారు. ఆదివారం కొండపై ఈఓ ఉపకమిషనర్ ఏకాంబరంకు బెంగళూరుకు చెందిన వెంకటేశ్వర్లు అరుణ నిత్యాన్న దాన శిబిరానికి రూ.25000 అదేవిధంగా అమృత ఆర్యన్ రాజులూ గో సంరక్షణకు 5000 అందించారు. వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.



## రోగులకు నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందించడమే ఎస్‌విఐసీసీఏఆర్ లక్ష్యం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రోగులకు నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందించడమే శ్రీ వెంకటేశ్వర క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎస్.వి.ఐ.సి.సి.ఏ.ఆర్) లక్ష్యం ఆదిశగా అడుగులు వేస్తోందని హామీ భాభా క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహంత్ శెట్టి, ఎస్.వి.ఐ.సి.సిఏఆర్ వైద్య నిర్దేశకులు డాక్టర్ పెనుమాడు ప్రశాంత్, ముఖ్య అతిథి ఆన్లైన్ ద్వారా ఏపీ ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, గౌరవ అతిథులు టాటా మెమోరియల్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ కైలాష్ శరు, ఎన్టీఆర్ వీఎస్టి టీ సీఈవో దినేష్ కుమార్ అన్నారు. రెండు రోజులు పాటు ఎస్.వి.ఐ.సి.సి.ఏ. ఆర్లో జాతీయ క్యాన్సర్ గ్రిడ్- ఏపీ స్టేట్ చాప్టర్ 3వ వార్షిక సమావేశం జరిగింది. ఇందులో ప్రధానంగా పాల్గొన్న అతిథులు, గౌరవ అతిథులు అందరికి అందుబాటులో ఉండే క్యాన్సర్ చికిత్సపై ప్రత్యేక దృష్టి పెట్టారు. జాతీయ క్యాన్సర్ గ్రిడ్ (ఎస్సీజీ) రూపొందించిన చికిత్స మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం ఏపీలోని అన్ని క్యాన్సర్ కేంద్రాలలో ఒకే విధంగా అమలు చేయడం ఈ చాప్టర్ ముఖ్య ఉద్దేశ్యం అని వారు స్పష్టం చేశారు. గతంలో 2023, 2024లో కూడా విజయవంతంగా ఈ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఎస్.వి.ఐ.సి.సి. ఏఆర్ ఇది టాటా ట్రస్ట్ అని, టీటీడీ భాగస్వామ్యంలో అందరికి నాణ్యమైన క్యాన్సర్ చికిత్సను అందించడం, వైద్య రేడియేషన్ శస్త్ర చికిత్సలతో పాటు పాలియేటివ్ కేర్ కూడా అందిస్తున్న విషయాన్ని డాక్టర్ల బృందం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుంచి డాక్టర్ల బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చిత్తూరులో క్యాషియో ఆపరేషన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీ సాయినాథ్ సూచనలు మేరకు టూటౌన్ సిఐ నెట్టికంటయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం చిత్తూరు నగరంలోని గంగాకాలనీ, యాదవ కాలనీలలో క్యాషియో ఆపరేషన్ నిర్వహించినట్లు సబ్ డివిజన్ డిఎస్పి సాయినాథ్, టూటౌన్ సిఐ నెట్టికంటయ్యలు తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని 14 బైకులను, ఒక ఆటోను సీట్ చేశామన్నారు. గంజాయి, స్మగ్లింగ్, మద్యం బైక్ దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాల నివారణకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.



## ప్రేక్షకులను ఆకట్టుకున్న దుర్యోధన ఘట్టం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పరమాల చుట్టుగుంట రామాపురంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాల భాగంగా ఆదివారం దుర్యోధనవధ నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ ఘట్టానికి ఉభయదారులుగా నక్కల సురేందర్‌నాయుడు లెక్కల జ్యోతిలు వ్యవహరించారు. భీమసేనుడిగా పదిట్ల బైలు దొరసాని, దుర్యోధనుడుగా కుమార్ ఆకట్టుకున్నారు. ఈ క్రమంలో దుర్యోధుడు ప్రాణభయంతో గంగమడుగులో దాక్కోవడం భీమసేనుడు తన రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బయటకు రప్పించడం అనంతరం వారిరువురి మధ్య భయంకర యుద్ధం జరగడం ఆ యుద్ధంలో భీమసేనుడు తన గధతో దుర్యోధనుని తొడ విరగగొట్టి చంపడం వంటి ఘట్టాలు ప్రేక్షకులకు కన్నులు కట్టినట్లు నటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంకాలమ్మకు శ్రావణ ఆదివార పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని గాండ్లపల్లె సమీపంలో ఎగువ చెరువు వద్ద వెలసి ఉన్న అంకాలమ్మ వారి దేవాలయంలో ఆదివార శ్రావణ పూజలు గుడి పూజారి నిర్వహించారు. పసుపు కుంకుమ సింధూరంతో బొట్లు పెట్టి ప్రత్యేకమైన పూలతో అలంకరించి పూలమాలలు వేసి అమ్మవారిని అలంకరించారు. అరటి మామిడి ఆకులతో తోరణాలు కట్టి అమ్మవారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి పూజలు చేశారు. నెయ్యి దీపాలు వెలిగించి పలు రకాల ప్రసాదములు అమ్మవారికి నైవేద్యంగా పెట్టి అర్చనలు అభిషేకాలు చేయించి కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అంకాలమ్మ వారు ఎంతో శక్తివంతురాలని భక్తులు కోరిన కోరికలు కచ్చితంగా నెరవేరు తాయని పూజారి కూడా భక్తులకు అమ్మవారి మహిమను వివరించారు. అమ్మవారికి పసుపు కుంకుమ సింధూరం పూలు పండ్లు పెట్టి భక్తుల మనసులో కోరిక కోరుకుని పువ్వు అడిగితే పువ్వు ఇస్తే ఆ కోరిక కచ్చితంగా నెరవేరుతుందని నమ్మకం.



## అంకాలమ్మ అమ్మవారికి జాతర సందర్భంగా సారె సమర్పణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పీవీ రోడ్డు మరాఠీ పాలెంలో అంకాలమ్మ అమ్మవారికి జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మాజీధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అమ్మవారికి సారె సమర్పించారు. ముందుగా కమిటీ సభ్యులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి సారె సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ పీవీ రోడ్డు నందు మరాఠీ పాలెంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అంకాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా గత 20 సంవత్సరాలుగా నన్ను ఆహ్వానించడం అదేవిధంగా అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా ఈ ప్రాంతం ప్రజలందరికీ కూడా జాతర సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గైక్వాడ్ కార్తీక్‌రావు, నల్వాడే ప్రసన్నరావు, జొన్నలగడ్డ మురళి, మొహితే పరమేశ్వర రావు, పవార్ శ్రావణ్ రావు, నల్వాడే రాజేశ్వర్ రావు, బాలాజీ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ వైయస్సార్సీపి యువజనసంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, దేవస్థానం మాజీ ధర్మకర్తల సభ్యుడు ఆవుల పార్థీ శ్రీనివాసులు, హరి, జీవికే రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



# పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం లో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ,నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆదివారం మండలంలోని సి.ఎన్ పేట, చెంబేడు, పునబాక పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పట్ల ప్రజల అభిప్రాయాలు సేకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని ఎమ్మెల్యే డా. నెలవల విజయ్ శ్రీ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. కులాలు, మతాలు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట టీడీపీ నాయకులు నేలవల్లి సిద్దులయ్య నాయుడు, మల్లి రెడ్డి,హరి నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్, ముసిలిపేటి బాలాజీ పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.





ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామా నాయుడు, బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, టిటిడి మాజీ చైర్మన్ కనుమూరు బాపురాజులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజేతగా మాదరపాకం జట్టు

### విజేత జట్లకు నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రధానం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో మాదర్పాకం జట్టు విజేతగా(విన్నర్స్) నిలిచారు. ఆదివారం సత్యవేడు జెఎఫ్సిసి బాలుర టోర్నమెంట్ ఆర్గనైజర్స్ దావీద్, ముఖేష్, సీమన్, బాబ, సూర్య తదితరులు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఉదయం సత్యవేడు, మాదర్పాకం, నాగలాపురం జట్టు మధ్య జరిగింది. చివరకు ఫైనల్ పోటీలు మధ్యాహ్నం నుంచి మాదర్పాకం,నాగలాపురం జట్ల మధ్య నిర్వహించారు. ఈ నేపథ్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో విన్నెర్సా మాదర్పాకం,రనర్సా నాగలాపురం జట్లు నిలిచాయి. ఈ క్రమంలో క్రికెట్ టోర్నమెంట్లో విజేతలైన మాదర్పాకం జట్టుకు సత్యవేడు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ నాయుడు 20 వేల రూపాయలు నాగలాపురం క్రికెట్ జుట్టుకు మండల టిడిపి నాయకుడు మురళి(చికెన్ చిన్న) 15000 రూపాయలు, సత్యవేడు క్రికెట్ జట్టుకు పాలగుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఈశ్వరయ్య పదివేల రూపాయలు నగదు ప్రోత్సాహ బహుమతులను అందించారు. అంతకు మునుపు విన్నర్స్, రనర్స్ క్రికెట్ జట్లకు ట్రోఫీ అందించడం జరిగింది.కాగా ప్రతి ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆది, దయ, గజేంద్ర పలువురు క్రికెట్ క్రీడాకారులు ఉన్నారు.



# ఆగస్టులో కోదండరామస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండరామస్వామివారి ఆలయంలో ఆగస్టులో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 2, 9, 16, 23, 30 తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు సీతారామ లక్ష్మణుల మూల వర్లకు అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 5.30గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో తిరుచ్చిపై ఊరేగిస్తారు. ఆగస్టు 9వ తేదీన పౌర్ణమి సందర్భంగా ఉదయం 9.30 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణుల ఉత్సవర్లకు అష్టోత్తర కలశాభిషేకం, సాయంత్రం 5.30 గంటలకు ఆలయ నాలుగు మాడ వీధుల నుంచి శ్రీరామచంద్ర పుష్కరిణి వరకు తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు ఆస్థానం చేపడతారు. 16న శ్రీకృష్ణాష్టమి ఆస్థానం. 18న ఉట్లోత్సవం. 20న పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం జరుగనుంది. సాయంత్రం 5.30 గంటలకు స్వామి, అమ్మవారిని తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల గుండా శ్రీరామచంద్ర పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకెళతారు. సాయంత్రం 6.30 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. 23న అమావాస్య సందర్భంగా ఉదయం 9 గంటలకు సహస్ర కలశాభిషేకం చేపడతారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనసేవ జరుగనుంది.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# మిగిలిన సీట్లపై తర్జనభజన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఎస్‌వి జూనియర్ కళాశాలలో రెండు రోజులు పాటు నిర్వహించిన స్పాట్ అడ్మిషన్లలో మిగిలిన సీట్లు భర్తీపై డిఈఓతో పాటు అధికారులు తర్జనభజన పడుతున్నారు. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ జూనియర్ కళాశాలలో భారీ స్థాయిలో 150 సీట్లకు పైగా మిగిలిపోయాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ లో భాగంగా కౌన్సిలింగ్ మూడు విడతలు, స్పాట్ అడ్మిషన్లు పూర్తి అయినా కూడా పలు కోర్సులలో పెద్ద ఎత్తున సీట్లు మిగిలియాయి. మిగిలిపోయిన సీట్ల భర్తీపై ఆదివారం డీఈవో వెంకట సునీల్ ఆయా ప్రిన్సిపాల్‌లతో సమావేశమై చర్చించారు. పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో పూర్తిస్థాయిలో అన్ని గ్రూపుల్లో సీట్లు భర్తీ కాగా 400 మార్కులు కటాఫ్ అంటూ విచిత్రమైన నిబంధన విధించడంతో ఎస్వీ జూనియర్ కళాశాలలో హెచ్ఈసి, సిఈసి గ్రూప్ లలో ఒక్కో విభాగంలో 50, 60కి పైగా సీట్లు మిగిలిపోయాయి. దీంతో తమ తప్పును గుర్తించిన కళాశాల అధికారులు గుర్తించారు. టిటిడి అధికారులు వీటిని ఎలా భర్తీ చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. మరి అర్హత ఉన్న వారికి సీట్లు కేటాయిస్తారా లేదా అన్న విషయం తెలియాల్సి ఉంది.

# నేటి నుంచి రెండో విడత కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఇంజనీరింగ్ ప్రవేశాలలో భాగంగా సోమవారం నుంచి రెండోవ విడత కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎస్వీయూ పరిధిలో ఇప్పటికే తొలి విడతలో 60% సీట్లు భర్తీ కాగా రెండవ విడత వెబ్ ఆప్షన్ల ప్రక్రియ సోమవారం నుంచి మూడు రోజులు పాటు కొనసాగనుంది. వచ్చే నెల ఒకటో తేదీన వెబ్ ఆప్షన్ మార్పుకు అవకాశం ఇస్తూ సాంకేతిక విద్యా మండలి నిర్ణయం తీసుకుంది. వచ్చేనెల 4వ తేదీన రెండవ విడత చెట్ల కేటాయింపు ముగించునుంది.

# క్రీడాకారులు జాతీయ పోటీల్లో పథకాలు సాధించాలి

### అండర్ - 15 విభాగంలో బ్రాంచ్ మెడల్ కైవసం చేసుకున్న రోహిత్ బాబు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** బ్యాడ్మింటన్ క్రీడాకారులు జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం తెలిపారు. ఆదివారం తిరుపతి నగరంలోని శివ జ్యోతి నగర్ లో ఉన్న ద్రోణాచార్య బ్యాట్మెంటన్ అకాడమీ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. అండర్ 17 బాలికల డబుల్యు విభాగంలో జిల్లా స్థాయి పోటీలలో శాన్వి గోల్డ్ మెడల్ సాధించారు. అండర్ 15 బాలుర విభాగంలో రోహిత్ ప్రత్యర్థి క్రీడాకారుని చిత్తుచిత్తుగా ఓడించి బ్రాంచ్ మెడలను కైవసం చేసుకుని ప్రేక్షకుల మనలను పొందారు. గెలుపొందిన క్రీడాకారులను టిడిపి రాష్ట్ర బీసీ సెల్ సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం, టిడిపి సాంస్కృత విభాగం నాయకులు శంభోల హరినాథ్, విజయలక్ష్మి అభినందించారు. కోచ్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను జగన్నాథం చేతుల మీదుగా అందజేశారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# పాత ఇనుప సామాన్ల దుకాణాలపై పోలీసులు సోదాలు



**నాయుడుపేట, మేజర్ న్యూస్** పాత ఇనుప సామాన్ల దుకాణాలపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు సారథ్యంలో అర్బన్ సీఐ బాబి, రూరల్ సీఐ సంఘమేశ్వరలతో పాటు నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు ఎస్ఐలు ఆదిలక్ష్మి, శ్రీకాంత్, నాగరాజులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. చోరీకి గురైన ఇనుము, ఇతర లోహ వస్తువుల అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. పోలీసు అధికారులు దుకాణాలలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇనుము కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు, ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించే ఇనుప వస్తువుల గురించి సరైన డాక్యుమెంటేషన్ లేని వాటిని పోలీసులు ప్రత్యేకంగా పరిశీలించారు. ఎక్కడి నుండి కొనుగోలు చేశారు, ఎవరికి అమ్మారు వంటి వివరాలను నమోదు చేసుకున్నారు. చోరీ సామగ్రిని గుర్తించడంతో పాటు, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను నిరోధించేందుకు చర్యలు తీసుకున్నారు. దుకాణ యజమానులకు భద్రతా చర్యలను పటిష్టం చేయాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సరైన రికార్డులు నిర్వహించాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కూడా సూచించారు. ఇటువంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



## అనాథశవానికి అంత్యక్రియలు

**పలమనేరు మేజర్ న్యూస్** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అనాథశవానికి అంత్యక్రియలు నిర్వహించినట్లు పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆసంఘం సభ్యులు మాట్లాడుతూ..నియోజకవర్గ పరిధిలోని పత్తికొండలో 2 రోజుల క్రితం మృతి చెందాడ న్నారు. అయితే మృతుని తరపున వ్యక్తులు ఎవరూ రాకపోవడంతో గంగవరం సి.ఐ. ప్రసాద్ సూచనల మేరకు ఆ శవానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించామని అన్నారు.ఇందులో హెల్పింగ్ హ్యాండ్స్ శివ,శక్తి,ప్రసాద్, జీలు బై , నరేంద్ర, తదితరులు పాల్గొన్నారన్నారు.



## నేడు ఎమ్మెల్యే విజయ్ శ్రీ రాక

**పెళ్లకూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ్ శ్రీ నేడు పెళ్లకూరు మండలంలోని చెన్నప్ప నాయుడు పేట, చెంబేడు,నందిమాల,అర్ధమాల, పునబాక పంచాయతీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొనున్నట్లు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరువుతారని తెలిపారు.మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు



**పలమనేరు మేజర్ న్యూస్** స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటి, భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక క్షిపణి పితామహుడు, అపర మేధావి,యువతకు మార్గనిర్దేశకుడు,మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏ.పీ.జే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళిలు పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏపీజే అబ్దుల్ కలాం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి, ప్రహ్లాద, ఎస్ కే ఎస్ జాఫర్, మురళీకృష్ణ, ముజ్జు, ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, రెడ్డప్ప రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలిజ కులస్తులు ఏకం కావాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లాలోని బలిజ కులస్తులు ఏకం కావాలని రాయల్ పీపుల్ ఫ్రంట్ వ్యవస్థాపకులు రెడ్డి శేఖర్ రాయల్ పిలుపునిచ్చారు. ఆదివారం వెదురుకుప్పం మండలం పచ్చికాపలంలో బలిజ కులస్తుల ఆర్పీఎఫ్ ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశంలో రెడ్డి శేఖర్ రాయల్, గోపి రాయల్ మాట్లాడుతూ జిల్లాలోని బలిజ కులస్తులు ఏకతాటిపై నడవాలని, పిలుపునిచ్చారు ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉండడం బలిజ కులస్తులకు గర్వకారణమన్నారు. ఆగస్టు 8న పుత్తూరు మహాభారతం ఉత్సవాలకు రాయల్ పీపుల్ ఫ్రంట్ తరఫున సరే అందిద్దామని వారన్నారు. అన్ని రంగాల్లో బలిజ కులస్తులు ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. సమావేశంలో పలువురు బలిజ నాయకులు పాల్గొన్నారు.



# మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో శ్రీకాళహస్తి వైసీపీ నేతలు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైయస్సార్ పార్టీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కలిశారు. ఈ సందర్భంగా తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర స్వామి శేష వస్త్రంతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, బిర్రె హేమభూషణ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్ ,చిందేపల్లి మధుసూదన్ రెడ్డి,బాల్ శెట్టి విజయ్, ఆవుల శ్రీనివాసులు, అరవింద్ రెడ్డి, పెరుమాళ్ చౌదరి, సుధీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి సాధ్యం

**ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి**



**నాయుడుపేట,మేజర్ న్యూస్** గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేలా అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, జెడ్పీటీసీ కట్టా జ్యోతిరెడ్డిల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధితో పాటు చేపడుతున్న పనుల వివరాలను అధికారులు సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర, ఎంఈఓ బాణాల మునిరత్నం, వ్యవసాయాధికారి గణేష్, హార్టికల్చర్ అధికారిణి శారద వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి

**లినాయుడుపేట,మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా ఓజిలి జాతీయ రహదారి క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ బాలరాజు(54) మృతిచెందారు. మండల పరిధిలోని చిలమానుచేను గ్రామానికి చెందిన బాలరాజు గూడూరు ఆర్టీసీ డీపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం విధుల నిమిత్తం గూడూరు డీపోకు వెళుతున్న క్రమంలో ఓజిలి క్రాస్‌రోడ్డు సమీపంలోకి వచ్చే సరికి వెనకనే అతివేగంగా వస్తున్న కారు ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బాలరాజు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ఏపీఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శులు ఏకగ్రీవం




**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నగరం. లోని ఎన్జీవో హోం నందు ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు కె.వి రాఘవులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుర్ గా బి వెంకటేశ్వర్లను నియమించడం జరిగింది, వారి ఆధ్వర్యంలో ఆదివారం 10:30 గంటలకు ఎన్జీవో హోం నందు ఖాళీగా ఉన్న జిల్లా కార్యదర్శి పోస్టునకు కే రమేష్ ని జిల్లాలోని 14 తాలూకా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా మహిళ విభాగానికి చెందినటువంటి ఆర్ పూమాల ని ఖాళీ పోస్టునకు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఆర్ పెంచలయ్య హాజరై వారి యొక్క సందేశాన్ని వివరించడం జరిగింది, .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి జిల్లా లోని 14 తాలూకా అధ్యక్ష కార్యదర్శులు అందరూ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




## బీసీ గురుకుల పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక శిక్షణ తరగతులు

**కోట,మేజర్‌న్యూస్:** కోట బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె నారాయణ రావు సీనియర్ జన విజ్ఞాన వేదిక నాయకులు కోట వెంకటాచలం, జిల్లా ఉపాధ్యక్షులు కోట వేణుగోపాల్, కోట మండలం జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు పోలాని రాజేంద్రప్రసాద్, కర్లపూడి కృష్ణయ్య, గంగపట్నం బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులను తదితరులు పాల్గొన్నారు.

## పిల్లికి పాలిస్తున్న శునకం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పిల్లికి శునకం పాలిస్తున్న సంఘటన రొంపిచెర్ల మండలం మోటుమల్లెల గ్రామపంచాయతీ నగిరి దళితవాడలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఒక వీధి కుక్క, వీధి పిల్లి రెండు స్నేహితులగా మారాయి. అయితే ఆదివారం ఉదయం పిల్లికి శునకం పాలు ఇవ్వడం కనబడింది. ఇవి రెండు ఒకటి కనపడక పోయిన మరొక్కటి ఉండలేదని గ్రామస్తులు తెలిపారు.



శునకం కనపడకపోతే పిల్లి అరుస్తూ వీధిలో తిరుగుతుందని అదేవిధంగా పిల్లి కనపడక పోయినా శునకం కూడా అదే విధంగా అరుస్తుందని గ్రామస్తులు తెలిపారు. శునకం దగ్గర పాలు లేక పోయిన పిల్లిని చూస్తే కుక్క పాలు ఇవ్వడానికి పడుకుంటుందని తెలిపారు. కుక్క దగ్గర పాలు లేక పోయిన పిల్లి రోజు కుక్క దగ్గర పాలు తాగడం మామూలేనని గ్రామస్తులు తెలిపారు. రాత్రి పూట కూడా రెండు ఒకే చోట పడుకుంటాయని తెలిపారు. కులమతాలకు పెద్దపీట వేస్తున్న ఈ సమాజంలో కుక్క, పిల్లి బేధాలు లేకుండా జీవించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు బోయకొండ గంగమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈనెల 28న హుండీ లెక్కింపును నిర్వహిస్తున్నట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. ఆలయ అర్చక అధికార సిబ్బంది, పోలీసు, బ్యాంకు అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## శిలాఫలకాలు పగలకొట్టే సంస్కృతి బొజ్జల కుటుంబానికి లేదు

### తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మా శిలాఫలకాలు పగల కొట్టేశారు, ఎత్తుకెళ్లారు, దాచిపెట్టారు, ఎక్కడా లేకుండా చేశారు అనితెగఊగిపోయి చెప్పడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వంలో వందల శిలాఫలకాలు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి అభివృద్ధి శిలాఫలకాలు మీరు కొట్టివేయడం జరిగింది. దానికి తగిన రుజువు మా దగ్గర ఉన్నాయి అని తెలుగు దేశం నేత ఎం సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతంలో విజ్ఞానగిరి కొండపైన సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో మరమ్మత్తులు జరుగుతున్నందు వలన శిలాఫలకాలను తీసి పక్కన పెట్టడం జరిగింది. తప్ప వేరే ఏ ఉద్దేశం లేదు. రెండోది ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మీ శిలాఫలకం పైన ఉన్న కుక్కిలు ఊడిపోవడం వల్ల దానికి కొత్త కొక్కిలు వేసి అక్కడ పెట్టండి అని శాసనసభ్యులు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాస్పిటల్స్ స్టాప్ కు చెప్పడం జరిగింది. అంతేతప్ప అది పెరికేయాలను తీసేయాలని ఉద్దేశం అయితే కాదు. మీరు దాన్ని పెద్దరగడ చేశారు. మీ శిలాఫల కాలను మా కార్యకర్తలు పగలగొట్టే పని అయితే ఇవాల్టికి ఒక్క శిలాఫలకం కూడా శ్రీకాళహస్తిలో ఉండేది కాదు అది మా సంస్కృతి కాదు మాకు కీర్తిశేషులు మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కానీ ఆయన తనయుడు ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాకు క్రమశిక్షణ మంచి పద్ధతి నేర్పించారు తప్ప శిలాఫలకాలను కొట్టే సంస్కృతి మాకునేర్పియలేదు . ఒకవేళ మేము ఎక్కడైనా పొరపాటు చేస్తారేమో అని కూడా తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని ఆయన మాకు గట్టిగా వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగినది అలాంటి సందర్భంలో బొజ్జల కుటుంబం పైన నిందలు వేయడం మంచిది కాదు మాజీ శాసన సభ్యులు. మధుసూదన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది అని తెలిపారు.

## కోలా ఆనంద్‌కి ఘనస్వాగతం పలికిన జొన్నలగడ్డ మురళి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలోని అంకమ్మ దేవత జాతరకు మహోత్సవముకు విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ వారి కుమారుడు కోలా హితేశ్‌కు ఆర్టీసీ శ్రీకాళహస్తి డిపో ప్రెసిడెంట్ జొన్నలగడ్డ మురళి ఘనస్వాగతం పలికారు. జిల్లా కార్యదర్శి కార్యదర్శి బిఎస్ బాబుకి పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలోని మరాఠీ పాలెం వార్డుకు చెందిన అంకమ్మ దేవత తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రులు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దు వాసు, శ్రీకాళహస్తి తొట్టంబేడు కాపు నాడు అధ్యక్షులు నాగవరం మాధవరావు, కోకో కోల జిల్లా డిస్ట్రిబ్యూటర్ మద్దు శ్రీను, అమర్ నాథ్, డిల్లి, ప్రసన్న, పాల్గొన్నారు.

